జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

సోమవారం | 25 | ఆగస్టు | 2025 | పేజీలు: 09



# యువత వ్యాపార రంగాలలో రాణించాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్లలో మెడ్ ప్లస్ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే**




చేవెళ్ల ఆగస్టు 24(ప్రజా జ్యోతి): యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా వ్యాపార రంగాలలో  రాణించాలని, ఉపాధితో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కందాడ గ్రామ యువకుడు గుర్రాల శశివర్ధన్ రెడ్డి చేవెళ్ల పట్టణంలో ఏర్పాటుచేసిన మెడ్ ప్లస్ మెడికల్ షాపు ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలన్నారు. ప్రజలకు అనుకూలమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందించాలనే ఉద్దేశంతో మెడ్ ప్లస్ వంటి సంస్థలు ముందుకు రావడం ఆరోగ్య భద్రతకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. గుర్రాల శశివర్ధన్ రెడ్డి ప్రారంభించిన ఈ మెడ్ ప్లస్ షాపు స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందనన్నారు. ప్రజలకు అనుకూలంగా మెడ్ ప్లస్ ఏర్పాటుచేసిన గుర్రాల శశివర్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే కాలే యాదయ్య ..మిగతా 2లో



## పార్టీ మారిన ఎమ్మెల్యేలు

# దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి



**20 నెలల తన పాలన చూపించి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా?: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ సవాల్**

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 24 (ప్రజాజ్యోతి):** పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి,దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్ తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి,ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ..మిగతా 2లో

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు...

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్..



సికింద్రాబాద్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి): ముఖ్యమంత్రి లేవండి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలు పార్టీల నుండి యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.రసూల్ పుర 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్,జహంగీర్,నగేష్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు.పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ..మిగతా 2లో

## లఖ్నాపూర్ ప్రాజెక్టును పర్యవేక్షించిన

# ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి





**పరిగి, ఆగష్టు 24 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని లఖ్నాపూర్ ప్రాజెక్టు ను ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదివారం పర్యవేక్షించారు. ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు ప్రాజెక్టు కట్ట ఒక దగ్గర కుంగి పోయిందని స్థానిక నాయకులు ఎంపీ కి తెలియజేయడంతో ప్రాజెక్టు కట్టను ఎంపీ పరిశీలించి ప్రభుత్వం ప్రాజెక్ట్ మరమ్మత్తులకు  సరైనటువంటి నిధులు కేటాయించే విధంగా అలాగే ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఇక్కడ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువగా ఆస్కారం ఉందని అన్నారు. జాలర్లు కూడా సరైనటువంటి చేపల వేటకు సంబంధించిన నూతన పరికరాలను అందిస్తామని ..మిగతా 2లో

## యువత వ్యాపార రంగాలలో రాణించాలి



**మొదటి పేజీ తరువాయి...**

అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, దేవర సమతరెడ్డి, పెంటయ్య గౌడ్, గోనే ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, సాయిరెడ్డి, బలవంత్ రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, అత్తెల్లి అనంత్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, అత్తెల్లి శ్రీనాథ్ రెడ్డి, మల్లేష్, రవీందర్ యాదవ్, కుమార్, రాఘవేందర్ రెడ్డి, బలవంత్ రెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్ , పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లఖ్నాపూర్ ప్రాజెక్టు ను పర్యవేక్షించిన ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**మొదటి పేజీ తరువాయి...**

చేపలు పట్టడానికి కృత్రిమ పడవలను అందుబాటులోకి తెస్తామని, అక్కడి చేపలను పరిశీలించి వీటిని అమ్మడానికి సరైన మార్కెట్ ని పరిగిలో అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చేపల వ్యాపారం అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని జాలర్లకు తెలియజేయడం జరిగింది.

కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోకట్ మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, పరిగి మండల రూరల్ అధ్యక్షులు అనసూయ శ్యాంసుందర్, కాసు శ్రీనివాస్, పరిగి టౌన్ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు



కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు



మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డల కు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండు గలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగా ణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ గారు మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లుశారని అన్నారు.

### హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ వృద్ధి అతలాకుతలం

హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చివేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.

### బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలన

బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు.

### ప్రజల కోసం కాదు, స్వార్థం కోసమే

శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒక రోజు కేసీఆర్ మీద, ఇంకో రోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని ఆయన ప్రశంసించారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు...

**మొదటి పేజీ తరువాయి...**

సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతమైన పాలన పనితీరు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని సంతోషం వ్యక్తం చేసారు.వారి నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు.పార్టీలకి వచ్చిన వారంతా కాంగ్రెస్ నాయకత్వంతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేంతవరకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిదంగా మారేడ్ పల్లి లోని న్యూక్లబ్ ఆవరణలోని నాగదేవత ఆలయంలో నిర్వహించిన బోనాల వేడుకలలో పాల్గొని కంటోన్మెంట్ ప్రజలంతా సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని పూజలు చేశారు.7వ వార్డు పాత గాంధీనగర్ సెయింట్ ఆంథోనీ



చర్చ్ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న మంచినీటి ఎద్దడిని తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా వేసిన బోర్ వెల్ పనులను ప్రారంభించారు.అదేవిధంగా సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ ఆధ్వర్యంలో జయలక్ష్మి గార్డెన్స్‌లో మిద్దెతోటల(టెర్రస్ గార్డెన్) పెంపకంపై ప్రజలకు నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా మిద్దె తోటల పెంపకం ఆవశ్యకతను స్థానిక వివరించారు.అనంతరం టెర్రస్ గార్డెన్ ప్లాంట్స్,పర్యావరణహిత మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,నాయకులు నాగినేని సరిత,మురళీ ముదిరాజ్,రవీందర్ గుప్త, రేమండ్, భవాని,ప్రదీప్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోని తండాలు గ్రామాలు అభివృద్ధి

**బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఆరుమంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్మిట్ నిధులు మంజూరు**

**బషీరాబాద్ మండల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి గోపాల్**









**బషీరాబాద్ ఆగస్టు 24 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తండాలు గ్రామాల అభివృద్ధి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేదే కాంగ్రెస్ ప్రభుత్వమని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్ అన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అసెంబ్లీ ఎలక్షన్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానీ మాట ఇచ్చారు మాట ప్రకారంగా మా భోజ్య నాయక్ తండకు పది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. 9 మంది లబ్ధిదారులు ఇండ్లకు ముగ్గు వేసి ప్రారంభించార. వీటిలో ఆరుమంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్మిట్ పూర్తి అవడంతో వారికి అకౌంట్లో ఒక్కొక్కరికి ఒక లక్ష చొప్పున వారి అకౌంట్లో జమ అయిందని మిగతా వారికి కూడా త్వరలో అమౌంట్ పడతాయని అన్నారు. మా తండాలో ఉన్న సోమసాద్ మందిరంకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బాత్రూంలకు ఐదు లక్షల నిధులు మంజూరు చేశారు. అట్టి పనులు కూడా పూర్తి చేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారంగా కాంగ్రెస్ పార్టీ దశలవారీగా ఒక్కొక్క హామీ నెరవేరుస్తుంది. ఎవరు కూడాఅ ధైర్య పడవద్దు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రజాక్షేత్రంలో ఉంటూ ఎక్కడ కూడా అవినీతి తావు లేకుండా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. భోజ్యనాయక్ తాండకు ఇంకా 15 ఇండ్లు ఎమ్మెల్యే మంజూరు చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తండాలో చేపట్టడం జరుగుతుంది అని అందుకు అన్నివేళల సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి మా గ్రామం తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

# ఘనంగా శ్రావణమాసం భజన ముగింపు





**బషీరాబాద్ ఆగస్టు 24 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ దేవాలయం శ్రావణమాసం నెలరోజుల భజన ఘనంగా నిర్వహించిన శుభ సందర్భంగా ఇట్టి భజనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన దేవాలయ శాశ్వత ధర్మకర్త మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు మహారాజ్ కి ఆలయ కమిటీ తరపున ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించిన దేవాలయ ప్రధాన పూజారి జయరాం చారి, మాజీ వార్డ్ మెంబర్ సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

**జీవన్గి మహాత్మా గాంధీ శ్రావణమాసం భజన ముగింపు**

బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామం మహాత్మా గాంధీ ఆఫీస్ నందు శ్రావణమాసం నెలరోజులు భజన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఎస్సీ వాడలో ఘనంగా పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. మహాత్మా గాంధీ భజన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, బసప్ప,బాలకృష్ణ, భీమప్ప, నర్సింలు, లక్ష్మప్ప, నర్సింలు, రాజు, గోపాల్, ప్రభాకర్ మహాదేవప్ప, ఈరప్ప, రాజు, చంద్రప్ప,సంజీవరావు, వెంకటప్ప, నాగప్ప, బాలప్ప, దస్తప్ప, నాగప్ప కల్లప్ప,మొగులప్ప, ఆనందం, మొగులప్ప, నర్సప్ప, కిష్టప్ప, ఆనందం, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నకు నివాళులు అర్పించిన అనిల్ రెడ్డి





**పరిగి, ఆగష్టు 24 (ప్రజాజ్యోతి) :**కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామనికి చెందిన కావాలి పెద్ద వెంకటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసి ఆదివారం వెంకటయ్య పార్ధీవ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయంను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి అందించారు. కావాలి పెద్ద వెంకటయ్య గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టీడీపీ హయాంలో కొప్పుల హరీశ్వర్ రెడ్డి సమక్షంలో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా కొప్పుల కుటుంబంతో కొనసాగిన గొప్ప వ్యక్తి అని కొప్పుల అనిల్ రెడ్డి అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటూ.వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మోమిన్పేట్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి )** ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనం లోనే ఉంటాయని పూర్వ విద్యార్థులు తెలిపారు 2013సం,, విద్యార్థులు కలుసుకునరు ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని పూర్వ విద్యార్థులు అన్నారు ఆదివారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని వెల్చల్ గ్రామంలో 2013 సం,, విద్యార్థులు పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం నాడు వెల్చల్ గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యా యులను ఆహ్వానించి సన్మానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడి పారూ. ప్రతి ఒక్కరు కొన్ని సంవత్సరాల తర్వాత కలుసు కోవాడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ వారికి శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం..!

**పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం**

**ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**



**నందిగామ, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అన్నారు. నందిగామ మండలం చేగూర్ గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సిసి రోడ్ పనులను ప్రారంభించారు. హెచ్ఎండిఏ నిధుల నుంచి మంజూరైన 55 లక్షల రూపాయలతో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి చెందుతు న్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా నరసింహా, మాజీ ఎంపిటిసిలు దేపల్లె కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, చేగూర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విలీన గ్రామాల్లో గుంతలు పూడ్చి శుభ్రత పాటించండి



**ఘట్ కేసర్, ఆగస్ట్ 24(ప్రజా జ్యోతి )** ఘట్ కేసర్ మండల పోచారం మున్సిపల్ పరిధిలో విలీనమైన కాచాని సింగారం, ప్రతాప్ సింగారం, కర్రెముల, చౌదరి గూడ, వెంకటాపురం గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షానికి గుంతలు గా మారాయని, వీటిని పూడ్చి వేయాలని బి జె పి, సీనియర్ నాయకులు ప్రభంజన్ గౌడ్, నూతన కమీషనర్ ను కలిసి మెమో రండం అందజేశారు,గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని పారుశుద్ధ కార్మికుల తో మండపాల వద్ద శుభ్రత ఉండేలా చూడాలని, విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగకుండా చూడాలన్నారు,అశోక్, వినయ్ అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులుగా కరన్ కోట్ మల్లికార్జున్



**మహేశ్వరం, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి)** శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అమీర్‌పెట్ గ్రామం మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లా నూతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులుగా కరన్ కోట్ మల్లికార్జున్ ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు ఆదివారం శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో పెద్దల సమక్షంలో ,ప్రధాన కార్యదర్శిగా ఆవుల అశోక్,కోశాధికారిగా బస్వా యాదయ్య గౌడ్, నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,ఆవుల యాదయ్య మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మాజీ వార్డ్ మెంబర్స్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన

### తిరుపతి వెళ్లాల్సిన విమానంలో టేక్ అప్ సమయంలో సాంకేతిక లోపం

### రన్వేపై ప్రయాణికులను నిలిపివేసిన అలయన్స్ ఎయిర్లైన్స్ సిబ్బంది

### ఎయిర్లైన్స్ సిబ్బందితో ప్రయాణికులు వాగ్వివాదం



**రాజేంద్రనగర్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** తిరుపతి వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం రావడంతో విమానాన్ని రన్వేపై నిలిపివేసిన ఎయిర్ లైన్స్ అధికారులు. వివరాల్లోకి వెళితే ఆదివారం శంషాబాద్ విమానాశ్రయం నుండి అలయన్స్ ఎయిర్ లైన్స్ విమానం ప్రయాణికులు






తిరుపతి వెళ్లేందుకు బోర్డింగ్ పూర్తైఐ ప్రయాణికులు విమానంలో ఎక్కి టేకప్ అయ్యే సమయానికి విమానంలో సాంకేతిక లోపం వచ్చిందని ఎయిర్లైన్స్ అధికారులకు పైలట్ సమాచారం ఇవ్వడంతో విమానాన్ని రన్వే పై అక్కడికక్కడే నిలిపివేశారు. దీంతో విమానం నుండి ప్రయాణికులను ఎయిర్లైన్స్ సిబ్బంది కిందికి దింపేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన గురై విమానం నుండి కిందికి దిగి ఎయిర్లైన్స్ సిబ్బందితో వాగ్వి వాదానికి దిగారు. తిరుపతిలో మాకు దైవదర్శనానికి స్లాట్ బుకింగ్ ఉందని ఇప్పుడు విమానాన్ని ఇలా నిలిపివేస్తే మేము ఏం చేయాలని ఎయిర్లైన్స్ సిబ్బందితో ప్రయాణికులు గొడవకు దిగారు. విమానంలో టెక్నికల్ ప్రాబ్లం రావడం వల్లే విమానాన్ని నిలిపివేసి తనిఖీలు చేస్తున్నామని ఎయిర్లైన్స్ సిబ్బంది ప్రయాణికులకు తెలియజేశారు. ఈ విమానానికి సాంకేతిక లోపం వస్తే ప్రయాణికులు వెళ్లేందుకు మరో విమానాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ద బ్రాండ్స్ ప్యాక్టరీ నూతన షోరూమ్ ప్రారంభోత్సవం




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** ఎల్ బీ నగర్ నియోజకవర్గం పరిధిలోని అల్కాపూరి కాలనీ సాయిబాబా దేవాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ద బ్రాండ్స్ షో రూమ్ ను ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి, గేమింగ్ కంటెంట్ క్రియేటర్ గేమర్ పృధ్విరాజ్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి షోరూం నిర్వాహకులు సత్యపాల్ రెడ్డి తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందరికి అందుబాటు ధరల్లో నాణ్యతతో కూడిన వస్త్రాలు అందరికీ అందుబాటు ధరల్లో లభిస్తాయని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నాయని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ తమ షోరూం లో దాదాపు 100 రాకల బ్రాండ్స్ అందుబాటులో ఉన్నాయని, అంతే కాకుండా 2999 రూపాయల కొనుగోలు చేసిన వారికి ఒక లక్కీ డ్రా కూపన్ అందిస్తున్నామని బంపర్ డ్రా లో గెలుపొందిన వారికీ హీరో హెూండా స్కూటీ ని బహుమతిగా ఇవ్వడం జరుగుందన్నారు.కావునా పరిసర ప్రాంత ప్రజలు తమ షాప్ లో షాపింగ్ చేసి నాణ్యమైన వస్త్రాలతో పాటు స్కూటీని గెలుపొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతము చేసిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు

### రవీందర్ యాదవ్

### ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పని చేద్దాం

### కేటీఆర్ సూచనలు అందరం ఆచరిద్దాం

### కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకువెళదాం



**శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం సమావేశంను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలి అన్నారు.ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అన్నారు.ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పని చేయాలి అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్పితే కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు.శేరిలింగంపల్లిలో మొదటి నుంచి పార్టీ కోసం పని చేసే వారికి రానున్న రోజుల్లో మంచి అవకాశాలు ఉంటాయి అన్నారు. కార్యకర్తలు పార్టీకి బలం అని కేటీఆర్ చెప్పారని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలి అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్నీ డివిజన్ ల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు అని హర్షము వ్యక్తం చేశారు.శేరిలింగంపల్లిలో బీ ఆర్ ఎస్ పార్టీ బలంగా ఉంది అన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# బీసీల హక్కుల కోసం బీసీ జేఏసీ ఆవిర్భావం

**షాద్ నగర్,ఆగస్టు 24(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ నియోజకవర్గంలోని పెన్షనర్స్ భవనంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో బీసీ మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు,ప్రజాస్వామికవాదులు విస్తృతంగా పాల్గొన్నారు. సమావేశ ప్రధాన ఉద్దేశం బీసీలకు సరైన, న్యాయమైన రిజర్వేషన్లు లభించాలన్నది. రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి బీసీ బిడ్డ సమాన హక్కుల కోసం కృషి చేయాలని నిర్ణయించారు. బీసీ వర్గాలు ఇప్పటికీ సామాజిక, రాజకీయ, ఆర్థికంగా వెనుకబడినవారని, తరతరాలుగా దోపిడికి గురవుతున్నారని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42%గా నిర్ణయించి బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపడం స్వాగతించదగ్గ నిర్ణయమని పేర్కొంటూనే, కేంద్రం ఇకపై సాకులు చెప్పకుండా పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ రిజర్వేషన్ల చరిత్రను కూడా ప్రస్తావించారు. 1953లో కాక కలేల్కర్ కమిషన్, 1978లో బీ.పీ మండల్ కమిషన్ సిఫార్సులు,



1990లో వీ.పీ సింగ్ ప్రభుత్వం 27% రిజర్వేషన్లు అమలు చేసిన తీరు, ఆపై ఇంద్రాసహనే కేసులో 1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, 2017లో రోహిణి కమిషన్ నివేదిక %-% వీటన్నిటిని సమీక్షించారు. ఇప్పటివరకు బీసీలకు నిజమైన న్యాయం జరిగినది మండల్ కమిషన్ రిపోర్టు ఆధారంగానే అన్న అభిప్రాయం వ్యక్తమైంది.ఈ సందర్భంగా బీసీ జేఏసీని ఏర్పాటు చేసి నేతలను ఎన్నుకున్నారు.బీసీ జేఏసీ చైర్మన్ గా శ్రీనివాసు, కన్వీనర్ గా కె రవీంద్రనాథ్, కోఆర్డినేటర్ గా యన్.నర్సిములు గౌడ్, వైస్ చైర్మన్ లుగా, బాస వరలక్ష్మి, డి. సురేష్ కుమార్, కో కన్వీనర్లు గా, టి.కరుణాకర్ ఎం.వెంకటేష్, పి. శేఖర్ గౌడ్ఎన్ బాలరాజ్ గౌడ్, ( లాయర్) లను ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎం నర్సింలు రఘునాథ్ యాదవ్, బీసీ జేఏసీ నాయకులు రాఘవేందర్ గౌడ్, వెంకటరమణ, నక్క బాలరాజ్, రాము, మల్లేష్ ,జనార్దన్, టీపీఎఫ్ అర్జునప్ప ,శివకుమార్ గౌడ్, కోట జనార్ధన్, శ్రీశైలం రమేష్ బాలా గౌడ్ , కత్తి చంద్రశేఖర్ , మేకల వెంకటేష్ ఏ శ్రీనివాస్, తంగడపల్లి శంకర్ జలజ ,నరేందర్ ,నరేష్ కుమార్ ,బాగి ,గౌతమ్, క్యూసెట్ శ్రీనివాస్, ప్యాట జయ శ్రీకాంత్, అనిత, జ్యోతి, స్రవంతి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## డ్రైనేజీలు, సిసి రోడ్లు వెంటనే నిర్మించాలి

**మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య**

**స్థానిక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సర్వే**



**యాచారం, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** చింతపట్లలో 5, 6 వార్డులలో డ్రైనేజీలు, సిసి రోడ్డును వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సిసి రోడ్లకు గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసిన సిసి రోడ్లు నిర్మించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత రెండు నెలల క్రితం శంకు స్థాపన చేసి వదిలేశారన్నారు. తక్షణమే సిసి రోడ్లు, డ్రైనేజీ ల సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, శాఖా కార్యదర్శులు సిహెచ్ సత్యం, గిరికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సభకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమేవేశాన్ని ఇంత గొప్పగా విజయవంతం అయినందుకు సహకరించిన ప్రతి ఒక్క శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు,ముఖ్య నాయకులకు ,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు,ఉద్యమకారులకు ,సోషల్ మీడియా సైనికులకు ,మీడియా సోదరులకు,పేరు పేరునా న హృదయపూర్వక కృతజ్ఞతలు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ బలాన్ని,కార్యకర్తల ఐక్యతను నిరూపిస్తూ ఏకతాటి పై నడిచి సమావేశాన్ని ఇంత ఘనమైన విజయం సాధించడం కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే సొంతం.రానున్న రోజుల్లో కూడా అందరూ ఇలాగె మన ఐక్యతను నిరూపిస్తూ పార్టీ తలపెట్టే ప్రతి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా కోరుకుంటున్నాను అని అన్నారు.

## మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి



**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల మున్సిపల్ నూతన కమిటీ ఎన్నిక**

**చేవెళ్ల ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 19,20 జరిగే మున్సిపల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా కల్పించాలని మున్సిపల్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. వచ్చేనెల 19, 20 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాల్ లో జరగనున్న మున్సిపల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

**నూతన మున్సిపల్ కమిటీ ఎన్నిక**

చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులుగా గంగారం నరేష్, ప్రధాన కార్యదర్శిగా చాకలి నరేష్ కోశాధికారిగా సిద్ధమ్మ ఉపాధ్యక్షులుగా దస్తగిరి, భాస్కర్, నరసింహులు సహాయ కార్యదర్శులుగా జనార్ధన్,అఫ్జల్, మహేందర్, కిష్టయ్య కమిటీ సభ్యులుగా మాణిక్యం, మల్లమ్మ, జంగమ్మ, అడివమ్మా, శివయ్య, శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ..

చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్న సిఐటియు ఎర్రజెండా అండగా ముందుంటుందని

ఆ సమస్య పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉంటుందన్నారు.

## బెతెల్ గాస్పల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల ప్రధానం





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో బెతెల్ గాస్పల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈ క్రమంలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు హయత్ నగర్ బెతెల్ గాస్పల్ సంస్థ నిర్వాహకులు క్రిస్ అక్క, శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారి చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు చదువులో మరింతగా రాణించాలనే ఉద్దేశంతో ప్రతిరోజు 30 మంది విద్యార్థులకు ట్యూషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులకు తమ వంతు ఉడతా భక్తిగా భోజన సదుపాయం కల్పించామన్నారు. విద్యార్థులను చదువుతో పాటుగా ఆటపాటల్లో ఆసక్తి పెంపొందించేందుకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న హయత్ నగర్ బెతెల్ గాస్పల్ సంస్థ నిర్వాహకులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ తరుణ్, ఆడమ్ తదితరులు పాల్గొన్నారు.

# 8లక్షల బోర్డు నిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభం.



**సికింద్రాబాద్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డు రాధిక కాలనీలో 8లక్షల బోర్డు నిధులతో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులను బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు 3నెలల క్రితం స్థానిక కాలనీవాసుల కోరిక మేరకు కాలనీకి వచ్చినప్పుడు,రెండు ప్రధాన సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని డ్రైనేజీ సమస్య,గత 25సంవత్సరాలుగా సరైన రోడ్డు లేకపోవడం లాంటి సమస్యలు తెలిపారని,వారి సమస్యలు గుర్తించి తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి బోర్డు సమవేశంలో నిధులు మంజూరు చేయించినట్లు ఆమె తెలిపారు.తన హయాంలో కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం కావడం ఆనందంగా ఉందని,అదేవిదంగా వర్షాకాలం పూర్తయిన వెంటనే కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కూడా చేపడతానని ఆమె తెలిపారు.భవిష్యత్తులో కాలనీలో అవసరమైన అభివృద్ధి పనులను కాలనీవాసుల సహకారం చేపడతానని తెలిపారు. భవిష్యత్తులో స్థానిక ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.తమ కాలనీలో నెలకొన్న సమస్యలు తెలియజేసిన వెంటనే నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేసిన బోర్డు సభ్యురాలికి కాలనీ అధ్యక్షులు బోర్డు సభ్యురాలు,బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ లకు కాలనీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ వంశీ తిలక్,కాలనీ ప్రెసిడెంట్ డాక్టర్ ఉమాశ్రీ,చంద్రశేఖర్, సునీత,ప్రసాద్, శ్రీనిత,సుగుణారెడ్డి,నిహాల్, హరీష్,రీతు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ట్రైనర్‌గా కల్లేపల్లి సుదర్శన్ ఎంపిక

## సత్కరించిన చైర్మన్ గంప నాగేశ్వరరావు



**కేశంపేట ఆగస్టు 24(ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ లో ఇంపాయక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రసంగించే నైపుణ్యం వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి రెండు తెలుగు.రాష్ట్రాల నుంచి శిక్షణ పొందిన 40 మంది హాజరయ్యా రు అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన కల్లేపల్లి సుదర్శన్ ఎంపికయ్యారు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిభను కనబరిచిన కల్లపల్లి సుదర్శన్ ఇంపాయక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా ఎంపిక చేసినట్లు కల్లేపల్లి సుదర్శన్ తెలిపారు ఈ సందర్భంగా పాయక్ట్ చైర్మన్ గంప నాగేశ్వరరావు ఇంపాయక్ట్ ఇంటర్నేషనల్ గ్రూప్ ఆదినారాయణ రెడ్డి సుదర్శన్ ను అభినందించారు

## మర్మ క్షేమలో 87 ఏళ్ల నాటి పాండిత్య వారసత్వం ద్వారా

# మార్గనిర్దేశం చేయబడినది




**ఆయుర్వేదంలో పాతుకుపోయిన భారతదేశంలోని కాలాతీత వైద్యం పద్ధతులను అనుసరిస్తాయి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలోని ఆయుర్వేదంలో పాతుకు పోయిన కాలాతీత వైద్యం పద్ధతులను మర్మ క్షేమ హాస్పిటల్ అనుసరిస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఆదివారం ఎస్సార్ నగర్ లోని మర్మ క్షేమ హాస్పిటల్ " ప్రారంభోత్సవానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురాతన వైద్యానికి పుట్టినిల్లు భారత దేశమని, 1939 నుంచే చెన్నై, బెంగుళూరు, కేరళలో ఉందని, హైదరాబాద్ లో ప్రారంభించారని అన్నారు. ధన్వంతరి అందించిన పురాతన సాంప్రదాయ పద్ధతులు ద్వారా వైద్యం అందిస్తున్నారని, అసాధారణమైన వైద్యం వారసత్వాన్ని తీసుకువస్తుంది ఇది 87 సంవత్సరాల సాంప్రదాయ మర్మ-ఆధారిత చికిత్స పై నిర్మించబడింది. మూడు తరాల అంకిత భావంతో కూడిన వైద్యుల ద్వారా అందించబడిన ఈ క్లినిక్, మర్మ చికిత్స యొక్క పురాతన శాస్త్రాన్ని ఆధునిక వెల్నెస్ అంతర్దృష్టులతో మిళితం చేసి సమతుల్యత, తేజస్సు, సామరస్యాన్ని పునరు ద్ధరించింది అన్నారు. రక్త ప్రసరణను మెరుగు పరచడానికి, లోతుగా స్థిరపడిన ఉద్రిక్తతను విడుదల చేయడానికి శరీరం యొక్క సహజ వైద్యం శక్తులను సక్రియం చేయడానికి కీలక శక్తి బిందువులను (మర్మాస్) ప్రేరేపించడంపై దృష్టి సారించి, ఈ అభయారణ్యం ప్రామాణికమైన, నాన్-ఇన్వాసివ్, పరివర్తన సంరక్షణ కోరుకునే వారికి ప్రశాంతమైన స్వర్గధామాన్నిఅందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎండీ ఆయుష్ టీవీ హరికృష్ణ , ఎండీ సుంబిజ్ సోలుషన్స్ అనంత్, హిందూ జాక్ అధ్యక్షులు కట్టెగుమ్ముల రవీందర్ రెడ్డి, హెచ్ ఈ ఏ డి భక్తి వన్ ఛానెల్ జగన్మోహన్, సీఈఓ, ఎంక్యూ ఎస్ టెక్నాలజీస్ కొటిన్స్, సీఈఓ బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ తిరుమల రమేష్ బాబు మదమంచి, ఎండీ లక్ష్మీపతి ప్రొడక్షన్స్ టి. లక్ష్మీపతి, అన్సెఎంట్ ఇండియన్ టెక్నాలజీ ఎంఆర్ మదన్ గుప్త, మ్యూజిక్ ప్రొడ్యూసర్ సర్వేశ్వర్ రావు మంద, డిఎన్ బి అనేస్తేషియా, ఇంటెన్సివ్ కేర్ మెడిసిన్ డా. వేంకటశివరాం బోగిరి, డైరెక్టర్ గ్రీన్ ఆర్గాటెక్ ఇండియా లిమిటెడ్ సాయి దర్శన్ మందమంచి, ఏసీపీ ఎస్సార్ నగర్ రాఘవేందర్ రావు, హాస్పిటల్ యాజమాన్యం, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాంద్ర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థల కేటాయింపుకు కృషి







**బండ్లగూడ జాగిర్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి**

**బండ్లగూడ జాగిర్ జాంద్ర సంఘం నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక**

**అధ్యక్షుడిగా ఆవుల రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా మంతటి సురేష్ కుమార్ ఎన్నిక**

**రాజేంద్రనగర్, ఆగష్టు 24 (ప్రజా జ్యోతి)** జాంద్ర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థల కేటాయింపుకు కృషి చేస్తానని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ జాంద్ర సంఘం నూతన కార్యవర్గ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఆవుల రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా మంతటి సురేష్ కుమార్ లను ఏకగ్రీవంగా జాంద్ర సంఘం నాయకులు ఎన్నుకున్నారు. జాంద్రా సంగం నూతన కార్యవర్గ ఎన్నికకు ముఖ్యఅతిథిగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి హాజరై కమిటీని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి, నూతన కమిటీని సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ జాంద్ర కుల బంధువుల ఆదరాభి మానాలు ఎప్పటికీ మర్చిపోలేని ఉన్నారు. వారు చూపిన అభిమానాన్ని గుర్తు చేశారు. జాంద్ర కుల బంధువులందరికీ వీలైనంత త్వరగా కమ్యూనిటీ హాల్ నిర్మానించుకోవడానికి కావలసిన స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం అందరూ కలిసికట్టుగా సంఘం అభివృద్ధి కొరకు పాటుపడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, దోమ సిద్ధన్న, కార్పొరేట్ సభ్యులు, ఐటీ నిపుణులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని క్రెస్కో హౌసింగ్ ప్రాజెక్టుకు నలుగురు బాధితులు బలి

## న్యాయం చేయండి అంటూ మీడియా ముందు బాధితులు




CAUTION NOTICE
The Development Agreement, Supplementary Agreements, Buy Back Agreement and Ratification Deed are cancelled by the Landlords of the property excuted in favour of M/s. Cresco Housing Projects. The adjudication of disputes between th landlords and M/s. Cresco Housing Projects is pending befor the Arbitrator appointed by the Hon'ble High Court. M/s. Cresco Housing Projects claiming before Hon'ble Arbitrator that there are legal impediments over the title of the property as such could not develop the property and suppressing the same, M/s. Cresco Housing Projects is alienating the Villas to innocent purchasers. The landlords have obtained an injuction not to alienate in CMA No.28 of 2025 on the file of Hon'ble IX Addl. Chief Judge, City Civil Courts, at Hyderabad against the M/s. Cresco Housing Projects. The innocent purchasers are requested not to transact with M/s. Cresco Housing Projects.
హెచ్చరిక నోటీసు
భూ యజమానులు మరియు క్రెస్కో హౌసింగ్ ప్రాజెక్ట్స్ చేసుకున్న Development అగ్రిమెంట్ మరియు ఇతర అగ్రీమెంట్లు, భూ యజమానులు రద్దు చేసినారు. వారి ఇరువురు మధ్య ఉన్న disputes, హై కోర్ట్ వారు appoint చేసిన arbitrator దగ్గర పెండింగ్ ఉన్నాయి. క్రెస్కో యాజమాన్యం ఆ భూమి పైన disputes ఉన్నాయి కాబట్టి అభివృద్ధి చేయలేదు అని కోర్ట్ లో చెప్తూ, అదే property ని అమాయకులైన వ్యక్తులకు అమ్ముచున్నారు. కాబట్టి భూ యజమానులు ఆ propertyని అమ్మకుండా కోర్ట్ నుండి ఉత్తర్వులు తెచ్చినారు కావున కొనుగోలుదారులు జాగ్రత్తగా ఉండవలసిందిగా కోరుచున్నాము.
SCHEDULE / DESCRIPTION OF THE PROPERTY

| | |
|---|---|
| NORTH : Part of SY. Nos. 310, 311 & 312 | SOUTH : Part of SY. Nos. 320, 321, 322 & 324 |
| EAST : Road Leading from Singapur to Bhanur Village | WEST : Road Leading From Kandi to Shadnagar |

భూ యజమానులు

**శంకర్‌పల్లి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డు సంగారెడ్డి రోడ్డు లో సర్వేనెంబర్ 317, 324 లలో 22 ఎకరాల 31 గుంటలతో 2015 మార్చి 14న క్రెస్కో హౌసింగ్ ప్రాజెక్టు విల్లాల ఏర్పాటుకు భూమి పూజ చేసింది. భూమి యజమాని జీకే రాజు. వద్ద క్రెస్కో కంపెనీ యాజమాన్యం అనిల్ కుమార్ సిద్ధూ, శ్యాంసుందర్ బేతి, దొమ్మాట నరసింహా రావు అనే ముగ్గురు బిల్డర్లు వెంచర్ ను ఏర్పాటు చేస్తామని భూమిని తీసుకున్నారు. భూమి యజమానికి ఒప్పదం ప్రకారం డబ్బులు ఇవ్వాలని స్థానిక ఇన్వెస్టర్స్ విట్టలయ్య తండ్రి పెంటయ్య, సత్యం రెడ్డి తండ్రి అడివిరెడ్డి, పట్నం యాదయ్య తండ్రి సాంబయ్య, ఎస్ లచ్చయ్య తండ్రి పెంటయ్య వద్ద నుండి కోటి రూపాయలు ఇన్వెస్ట్మెంట్ గా తీసుకున్నారు. ఆ తర్వాత దొమ్మాట నరసింహారావు తన వాటాలో భాగస్వామిగా స్వాగతిస్తూ ప్రభాకర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి నుండి రెండు కోట్ల రూపాయలు తీసుకున్నారు. అనంతరం ముందుగా ఇచ్చిన చెక్కులు ఫెయిల్ అవ్వడంతో భూమి యజమాని జీకే రాజుతో ల్యాండ్ డెవలప్ మెంట్ కొరకు అగ్రిమెంట్ ఒప్పదం చేసుకున్నారు. ల్యాండ్ దేవలప్ మెంట్ సమయంలో స్థానిక పెట్టుబడి దారులు చెల్లించిన 3 కోట్ల రూపాయలు వారికి చెల్లించారు.

అనంతరం 123 విల్లాలుగా చేసి అమ్మకానికి పెట్టారు. మొదటి విడతగా 10% చెల్లిస్తే చాలు అంటూ ఎక్కువ మందిని ఆకర్షించారు. సొంత ఇల్లు కట్టుకోవాలన్న కల నిజం అవుతుందన్న నమ్మకంతో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు, చిరు వ్యాపారులు క్రెస్కో వెంచర్ లో విల్లాలను తీసుకుందామని అప్పులు చేసి మరి 10% సొమ్ము చెల్లించి అగ్రిమెంట్ చేసుకున్నారు. వెంచర్ యాజమాన్యం మొదటి లైనులో 200 గజాలను 35 లక్షలకు, రెండవ లైనులో 167 గజాలను 23 లక్షలకు, మూడవ లైనులో 2002 గజాలను 41 లక్షలకు అమ్మింది. పది శాతం పోగా మిగిలిన సొమ్మును లోన్ ద్వారా చెల్లించే సదుపాయాన్ని కల్పిస్తామని చెప్పి డాక్యుమెంట్ ప్రాసెస్ కూడా చేసింది. దాని ఫలితంగా విల్లాలు కొన్న యజమానులకు లోన్ అప్రూవల్ లెటర్ కూడా వొచింది. ఫ్లేట్స్ యజమానులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలోనే భూమి యజమాని హఠాత్తుగా మరణించారు. ఇదే అదునుగా భావించిన క్రెస్కో హౌసింగ్ ప్రాజెక్టు ఇండియన్ బ్యాంకు యాజమాన్యానికి భూ యజమాని మరణించిన విషయం తెలిపి కొనుగోలుదారుల లోన్ ప్రాసెస్ ను నిలిపివేయించారు.

అనంతరం వారిపై వారే ఆరోపనలను చేసుకొని ఒకరిపై ఒకరు కేసు పెట్టుకుని నమ్ముకున్న కొనుగోలు దారులను గందరగోళానికి గురి చేశారు. ఇచ్చిన గడువు లోపల విల్లాలు నిర్మించలేక పోతున్నామని పివిఆర్ కంపెనీతో 50% భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందానికి అడ్వాన్స్ గా 5 కోట్ల రూపాయలు క్రెస్కో హౌసింగ్ ప్రాజెక్టు యాజమాన్యానికి ఇచ్చింది. పనులు ప్రారంభించిన పివిఆర్ కంపెనీ దాదాపు 5 కోట్ల రూపాయలు వెచ్చించి కొంతవరకు భవన నిర్మాణాన్ని కొనసాగించింది. వారితో తగాదా చేసుకుని వారిని భాగస్వామ్యం నుండి తప్పించింది. అనంతరం తర్వాత కొన్ని సంవత్సరాలకు రాధా టిఎంటి వారి దగ్గర కూడా వెంచర్ యాజమాన్యం 6 కోట్ల వరకు డబ్బు తీసుకుని ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. భూ యాజమాన్యానికి అగ్రిమెంట్ డబ్బులు ఇవ్వనందున రాధా టిఎంటి వారికి భూమి రిజిస్ట్రేషన్ చేయలేక ఒప్పంద రద్దుకై 6 కోట్లకు బదులుగా 9 విల్లాలు, 31 గుంటల భూమిని అగ్రిమెంట్ చేసి ఇచ్చింది. ఈ విధంగా వెంచర్ యజమాన్యం 2 కంపెనీల వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకుని ఇద్దరిని క్రెస్కో మోసం చేసింది. 123 విల్లాలను కడతామని చెప్పి, మార్కెట్లో బ్రోచర్లను విడుదల చేసి మార్కెటింగ్ చేయించారు. 106 ఇండ్లు ఇప్పటికీ కూడా అసంపూర్తిగా ఉన్నాయి.

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు, చిరు వ్యాపారులు 2018లో క్రెస్కో వెంచర్ లో విల్లాలను తీసుకుందామని అప్పులు చేసి మరి కొనుగోలు చేశారు. వెంచర్ యాజమాన్యం ఇండ్లను అసంపూర్తిగా వదిలి వేయడం వల్ల కొనుగోలు చేసిన యజమానులు 5 గురు వారే సొంత డబ్బులతో పనులు పూర్తి చేసుకొని, బయట కిరాయి ఇళ్లల్లో కిరాయి కట్టలేక, వసతులు, అండర్ డ్రైనేజీ సరిగ్గా లేకుండా అందులో నివాసం ఉంటున్నారు. వెంచర్ యాజమాన్యం ఇండియన్ బ్యాంక్ ద్వారా లోన్లు ఇప్పిస్తానని చెప్పి, లక్షల్లో నగదును తీసుకొని మోసం చేసిందని బాధితులు ఆరోపించారు. మూడు దఫాలుగా నగదును కట్టామని తెలిపారు. ఇండ్లు పూర్తికాక ఇప్పటివరకు నలుగురు బలైపోయారు. ఇప్పటికైనా క్రెస్కో వెంచర్ యాజమాన్యం స్పందించాలని, బాధితులకు న్యాయం చేయాలని మీడియా ముందు మొరపెట్టుకున్నారు.

# అనారోగ్యంతో సీనియర్ నాయకులు ధన్ పాల్ రెడ్డి మృతి.



**మొయినాబాద్, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధన్ పాల్ రెడ్డి అనారోగ్యంతో బాధప డుతూ శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఖాశింబౌలీలోని ధనపాల్ రెడ్డి స్వగృహానికి వచ్చి స్థానిక నాయకులతో కలిసి ధనపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు ధనపాల్ రెడ్డికి సంతాపం ప్రకటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో మాజీ ఎంపిటిసి బి.అంతయ్య యాదవ్, ఎం. సురేష్, ఎం. శ్రీను, బి. వెంకటయ్య, టి. సత్తయ్య, ఎం.రాములు, బి. భరత్, ఎం .కృష్ణ, ఎం. నరసింహ, టీ. ప్రభాకర్, జీ. సైపాల్ రెడ్డి, బి .ప్రవీణ్ , ఎం.ఈశ్వరయ్య, చాకలి శ్రీశైలం, బి. చిరంజీవి, కె. జంగయ్య, ఎం. రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన నేడు బీపీ మండల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

## బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్




**హైదరాబాద్, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి) :** మాజీ బీసీ కమిషన్ చైర్మన్, బీసీల ఆరాధ్య యోధుడు, బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ జయంతి వేడుకలను నేడు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఓబీసీలు విద్యా ఉద్యోగ రంగాల్లో అనుభవిస్తున్న రిజర్వేషన్లు నాడు బీపీ మండల్ చైర్మన్ గా ఉన్నప్పటివేనని కొనియాడారు. బీసీలకు రిజర్వేషన్ల కల్పనతోనే సామాజిక న్యాయం వెల్లివిరుస్తుందని పరితపించి, సాధికారికంగా సిఫారసులు చేసిన బీపీ మండల్ బీసీలకు మార్గదర్శకుడని అన్నారు. మండల్ కమిషన్ అధ్యయనం చేస్తున్న అప్పటి రాజకీయ అనిశ్చితి, సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా అనేక సవాళ్లను అధిగమిస్తూ బీపీ మండల్ కఠోర పరిశ్రమ చేసి నివేదికను సమర్పించిన ధీశాలి అని శ్లాఘించారు. బీసీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి, వారి వాటా వాళ్లకే దకాలని సిఫార్సు చేసిన ఆధునిక బీసీల యుగకర్త బీపీ మండల్ అన్నారు. ఆయన జయంతిని నేడు బహుజన సమాజం ఘనంగా నిర్వహించి బీసీల ఆరాధ్య దైవం పట్ల తమ అభిమానం చాటుకోవాలన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి







## చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి

**చేవెళ్ల ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**క్రీడల ద్వారా మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందు తాయని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఆదివారం గ్రామంలో ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ..క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొంద డంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుదీ తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి అన్నారు.గ్రామీణ ప్రాంత యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు. గ్రామీణ క్రీడాకారులకు తన ప్రోత్సాహం అందిస్తానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గెలుపొందిన ప్రశాంత్ టీం, రన్నరప్ టీమ్ లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామ నాయకులు రాజేందర్ రెడ్డి, శ్రీశైలం , మల్లేష్ , అంజద్, జగన్, సల్మాన్ , ఇలియాస్, అసిఫ్ , శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, ప్రశాంత్, అమీర్, సైఫ్, ప్రశాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, సద్దాం, నదీం, ప్రవీణ్ , ఎర్ర రాజు , ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు మన సంస్కృతికి ప్రతీకలు



**సికింద్రాబాద్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** పండుగలు మన సంస్కృతికి ప్రతీకలని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఆదివారం కంటోన్మెంట్ లోని న్యూక్లబ్ లో నిర్వహించిన బోనాల జాతరలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్లబ్ ఆవరణలోని నాగదేవత అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్,క్లబ్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ప్రశాంత్,తరుణ్, మూల రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు.




**సికింద్రాబాద్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** మహంకాళి అమ్మవారి బోనాల జాతర అనంతరం వ్యాయమశాలలో పూజలు చేయడం వల్ల ప్రతికూల శక్తులు తగ్గించి జీవితంలో విజయం సిద్ధిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.న్యూ బోయినపల్లిలోని జయరాం వ్యాయామశాలలో ఆదివారం మహాకాళి అమ్మవారి పూజలకు ఆయన ముఖ్యఅతిథిగా హజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఆషాడ శ్రావణ బోనాల జాతర పూర్తి అయినా తరవాత అమావాస్య మరుసటి రోజు పూజలు చేయడం ఆనవాయితీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి రాజేందర్, సాయి పోతరాజ్,గిరిగౌడ్,దామోదర్ గౌడ్,సదానంద్,సత్యం గౌడ్,భరత్,మారుతి గౌడ్,సందీప్ రెడ్డి,సన్నీ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి

# వేడుకలు జరుపుకోవాలి

**బోయినపల్లి సిఐ తిరుపతి రాజు.**



**సికింద్రాబాద్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని బోయినపల్లి సిఐ తిరుపతి రాజు కోరారు.ఆదివారం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయినపల్లి గణేష్ మండపాల నిర్వాహకులు,మైత్రి కమిటీ సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ఆన్‌లైన్ ద్వారా గణేష్ మండపాల ఏర్పాటు సకాలంలో తెలియజేసినట్లైతె సిబ్బందిని కేటాయించడానికి వీలుంటుందని అన్నారు.నిర్వాహకులు పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన విగ్రహాలను పూజించాలని కోరారు.తాత్కాలిక మండపాలను విద్యుత్ స్తంభాలు,రహదారులకు దూరంగా సురక్షితమైన ప్రదేశాలలో నిర్మించాలని,ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని, ముఖ్యంగా విగ్రహాలను మండపాలకు తరలింపు,నిమజ్జనం చేసే సమయాల్లో పోలీస్,మున్సిపల్ ఇతర ప్రభుత్వ శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డిజె, పటాకులు కాల్చడం నిషేధం అని తెలిపారు.స్పికర్ ల వినియోగం,వాల్యూమ్ స్థాయిలపై పరిమితులు పాటించాలని,ముఖ్యంగా అర్ధరాత్రి సమయాల్లో మండపాల వద్ద మైకులు వినియోగించవద్దని,జనసమూహాన్ని నివారించేందుకు తగినంత మంది వాలంటీర్లను నియమించాలని,కనీసం ఇద్దరు వాలంటీర్లు 24గంటలు ఉండేలా చూసుకోవాలని,గణేష్ మండపాల చుట్టు ముఖ్యంగా సామాజికంగా సున్నితమైన ప్రాంతాలలో తాత్కాలిక సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మండపాల ప్రాంగణంలో అగ్నిప్రమాద నిరోధక పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, మండపాల చుట్టు జూదం, మద్యం సేవించడం, చట్టవిరుద్ధ కార్యకలాపాలు పూర్తిగా నిషేధం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు శివశంకర్,గణేష్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సెయింట్ ఆండ్రూస్ స్కూల్‌లో సౌత్ యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ శిక్షణ తరగతులు ప్రారంభం






**బాలానగర్, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి) :** క్రీడలను కేవలం ఆటలుగానే కాకుండా ఒక మంచి కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్ అన్నారు. నగరంలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ సంయుక్తంగా ప్రారంభించిన కొత్త ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు మంచి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. అలాగే, దేశవ్యాప్తంగా యువ ప్రతిభను ప్రోత్సహించడానికి సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అనేక పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని తెలిపారు. ఐర్లాండ్ దేశానికి చెందిన టెర్రీ పీలాన్ మాజీ లెఫ్ట్-బ్యాక్ ఆటగాడు. ఆయన మాంచెస్టర్ సిటీ, చెల్సియా, ఎవర్టన్ వంటి ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరపున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994లో ఫిఫా ప్రపంచ కప్‌లో కూడా ఆడారు. ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు కూడా కోచ్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్, క్లబ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ పీలాన్ బెలూన్‌లను గాలిలోకి వదలి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. చివరిగా, విద్యార్థులు పీలాన్‌తో కలిసి ప్రత్యేక శిక్షణా సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు.

# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**బిజెపిలో చేరిన ఎంపిటిసి వనిత వెంకటేష్**




**చేవెళ్ల ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):** బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో సర్దార్ నగర్ , కుర్వ గూడ ఎంపిటిసి బంగారం పల్లి వనిత వెంకటేష్ బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఎంపీ బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... గ్రామాలలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలు చెప్పి మోసం చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. దేశంలో మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, కృష్ణ గౌడ్, యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, శర్వలింగం, మండల బీజేవైఎం అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, ఇంద్రసేనారెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదంలో యువకుడు మృతి









**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ముగ్గురు..**

**తిరుమలగిరి సిఐ నాగరాజు.**

**సికింద్రాబాద్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజక వర్గంలోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శుభకార్యానికి వేసిన టెంట్ హౌస్ పరికరాలను తొలగిస్తున్న సమయంలో జరిగిన ఘోర విద్యుత్ ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. తిరుమలగిరి సిఐ నాగరాజు,ఎస్సై ఆంథోనమ్మ ల వివరాల ప్రకారం మహారాష్ట్ర నాందేడ్ ప్రాంతానికి చెందిన లక్కీ గైక్వాడ్(26)అనే యువకుడు బొల్లారం రిసాల బజార్ లోని ఓ టెంట్ హౌస్ లో కూలీగా పని చేస్తు జీవిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం ఓ శు భకార్యానికి వేసిన టెంట్ హౌస్ ను వారి వద్ద ఉన్న ఇనుప నిచ్చెన సహాయంతో తొలగిస్తుండగా విద్యుత్ వైర్ లు తగిలి బలంగా కిందపడిపోయాడు. ఈ సమాజంలో తీవ్ర గాయాలపాలైన అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడని తెలిపారు. ఈ దుర్ఘటనలో మరో ముగ్గురు యువకులకు విద్యుత్ షాక్ తగిలి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలపాలైన మున్నా,విజయ్,సంతోష్ లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ముగ్గురు యువకుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే మృతి చెందిన యువకుడు ఒక అనాధ అని చిన్ననాటి నుండే లోతుకుంటలోని ఓ అనాధాశ్రమంలో పెరిగాడని పోలీసులు తెలిపారు. కాగా ఈ విద్యుత్ ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన ముగ్గురు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వారిని తెలిపారు. చికిత్స అనంతరం ఆ ముగ్గురిని వైద్యులు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విద్యుత్ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విరాట్ విశ్వకర్మ స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)** విరాట్ విశ్వకర్మ హస్తినా స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం నంది హిల్స్ రోడ్ నెంబర్ 10 లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర స్వర్ణకార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మహేశ్వరం జగదీశ్వర చారి, రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి, రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లోజు సాల్వా చారి ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన కమిటీ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. విరాట్ విశ్వకర్మ హస్తినా స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా రాచకొండ సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శిగా చిలుకూరు రామాచారి, కోశాధికారిగా నారవరం ఆనందాచారి, గౌరవ అధ్యక్షులుగా పెరికెటి వెంకటాచారి, ఉపాధ్యక్షులుగా గన్నవరం చంద్రశేఖర్ చారి, కటకం పాండురంగ చారి, బిరుదోజు జగదీశ్వర చారి, ప్రధాన సలహా దారులుగా మరికొందరు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వర్ణకార సంఘం బంధుమిత్రుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ స్వర్ణకార సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామదాసు లక్ష్మణ చారి, కార్యదర్శి రాగి పని సతీష్ చారి, ఎలక్షన్ కన్వీనర్ గా సుంకోజు, శంకరాచారి, కిరణ్ చారి, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

**గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి**

**జినోమ్ వ్యాలీ సిఐ గోపగాని గురువయ్య**

**శామీర్ పేట్, ఆగస్టు 24,(ప్రజాజ్యోతి)** జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధి లోని గ్రామాలలో గణేష్ మండపాల నిర్వాహకులు వినాయక నవరాత్రు లు ప్రశాంతంగా నిర్వహించు కోవాలని స్థానిక జినోమ్ వ్యాలీ సిఐ గోపగాని గురువయ్య తెలిపారు. గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని మండపం ఏర్పాటు చేసే నిర్వాహకులు ఆన్లైన్ లో పోలీస్ వారికీ తప్పని సరిగా సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆన్లైన్ ద్వార సమాచారం ఇస్తె భద్రత కల్పించడం సులువు అవుతుందన్నారు. భిన్నత్వం లో ఏకత్వం మన సాంప్రదాయం,వినాయక చవితి ఘనంగా అందరు జరుపుకోవాలని, విద్యుత్ కనెక్షన్ తీసుకొనే సమ యంలో నాణ్యమైన విద్యుత్ వైరును ఉపయోగి ంచాలని ,షార్ట్ సర్క్యూట్ కి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

మండపాలా వద్ద సౌండ్ పొల్యూషన్ ద్వారా స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకొని వినాయక పూజలు చేసుకోవా లన్నారు. అదే విదంగా మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని, మండపాల వద్దకు వచ్చే

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మండపం నిర్వాహకులకు సిఐ గోపగాని గురువయ్య సూచనలు చేశారు.



## వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలి

**విహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**సెప్టెంబర్ 9న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో మహా గర్జన**

**పింఛనుదారులంతా తండోపతండాలుగా తరలాలి**

**విహెచ్పిఎస్ మండల ఇన్చార్జిగా మహమ్మద్ సలీం**



**యాచారం, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** పింఛన్ల పెంపు సాధనకై లక్షలాదిమంది పింఛనుదారులతో సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో జరగనున్న చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జనకు పింఛనుదారులంతా తండోపతండాలుగా తరలాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వికలాంగుల భవనంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో జంగయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక వికలాంగుల సంక్షేమం కోసం ఏ ఒక్క సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. పింఛన్లు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి పింఛనుదారుల సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు.

గ్రామాల్లో విహెచ్పిఎస్, చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల నుంచి పింఛనుదారులంతా మహా గర్జనకు తరలేల నాయకులు కృషి చేయాలని కోరారు. అనంతరం విహెచ్పిఎస్ మండల ఇన్చార్జిగా మహమ్మద్ సలీంనవ నియమిస్తూ కాళ్ల జంగయ్య ఉత్తర్వులు జారీ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.